# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 30 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 57 | పేజీలు 08 | వెల : 6/-


## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం..

### వారు బాగుంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

### 'పింక్ పవర్ రన్'లో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా గచ్చిబౌలి స్టేడియం వద్ద నిర్వహించిన 'పింక్ పవర్ రన్'లో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ పరుగులో విజేతలను సీఎం రేవంత్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సంఘీభావంగా నగరవాసులు పింక్ పవర్ రన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహిళల కోసం మరిన్ని




ఆస్పత్రులను నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమం, ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ సందర్భంగా మేఘా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే సంపద

మిగతా 8లో..

## ముఖ్యమంత్రి మౌనం వీడాలి

### పెద్దలకో న్యాయం.. పేదలకో న్యాయమా?

### దేశాన్ని కాపాడే సైనికులకే ఇండ్లు కాపాడుకోలేని దుస్థితి : మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

### భారీ ర్యాలీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ సుందరీకరణపై ప్రభుత్వం తన ప్రాతిపాదనలు విరమించుకోవాలని, మూసీ బాధితుల సమస్యలపై అధికారులతో ప్రెస్‌మీట్లు పెట్టించడం కాకుండా సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వీడి, స్పష్టమైన ప్రకటన చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బాధితులు ఐక్యంగా ఉండాలని, ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని సూచించారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, న్యాయ పరంగా కూడా కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. బుల్డోజర్లు



ఇండ్లు కూల్చాల్సి వస్తే ముందుగా తమ మీది నుంచే వెళ్లాలని అన్నారు. పెద్దలకు ఓ న్యాయం.. పేదలకు ఓ న్యాయమా.. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకుల బృందం ఆదివారం పర్యటించింది. ఈ సందర్భంగా మూసీ బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా హైదర్‌షాకోట్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ గోడును బీఆర్ఎస్ నాయకులతో చెప్పుకున్నారు. అన్నీ పర్మిషన్లతో ఇండ్లు కట్టుకున్నామని, తమ ఇండ్లను కూల్చొద్దని వేడుకున్నారు. అర్ధాంతరంగా తమ ఇండ్లను కూల్చితే ఎటు పోవాలని.. తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని వేడుకున్నారు. ప్రాణాలు పోయినా ఇండ్లను వదులుకోబోమని స్పష్టం చేశారు. తమ బాధలు చెప్తూ నిండు గర్భిణి, చిన్నారి కంటతడి పెట్టడం అందరినీ కలిచివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని అన్నారు. సుందరీకరణ పేరుతో పేదలను రోడ్డు పాలు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. దేశాన్ని కాపాడే సైనికులకే వారి ఇండ్లను కాపాడుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. కొడంగల్‌లోని రెడ్డికుంటలో సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లు ఉందని, అతని సోదరుడి

మిగతా 8లో..

## సామాన్యుల కోసమే రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన



### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందని అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని, మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

### ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది

రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని,అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని తెలిపారు.

మిగతా 8లో..

## ఆర్‌టిసిలో మరో 3035 పోస్టుల భర్తీ

### రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### వచ్చే మార్చి నాటికి 500 బస్సుల కొనుగోలుకు కసరత్తు : టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

### కరీంనగర్ రీజియన్‌లో 33 ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు చేస్తున్నామని రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని, ఈ మేరకు రాష్ట్రంలో బస్సుల సంఖ్యనూ పెంచుతామని స్పష్టం చేశారు. కొత్త బస్సులకు అనుగుణంగా రవాణ సంస్థలో ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల్లో నియామక ప్రక్రియ సాగుతుందని వివరించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా టీజీఆర్టీసీ



ఆధ్వర్యంలో తీసుకొచ్చిన ఎలక్ట్రిక్ బస్సులను కరీంనగర్ రీజియన్‌లో అట్టహాసంగా ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పొన్నం ప్రసంగించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్‌కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. 300 రోజుల్లో

## భగ్గుమన్న పశ్చిమాసియా

జెరూసలెం: హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ అంతం పంతంతో సాగుతోన్న ఇజ్రాయెల్ భీకర దాడులు పశ్చిమాసియాలో కల్లోలానికి దారితీశాయి. ఓ వైపు తమ ప్రత్యర్థి శక్తులు హమాస్ మిలిటెంట్లు పాలస్తీనియా గాజాస్ట్రిప్ ప్రాంతాలలో కేంద్రీకృతం కావడం. మరో వైపు లెబనాన్ పరిధిలోనే మరో శత్రువర్గం హెజ్‌బొల్లా తిష్ట వేసుకుని ఉండటంతో , ఈ రెండింటి అంతానికి ఇజ్రాయెల్ అనివార్యపు యుద్ధం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో రగులుతున్న నరిణామాలకు పరాకాష్టగా మారాయి. ఐరాస వేదిక నుంచి ఇజ్రాయెల్ ప్రదాని నెతన్యాహూ సభ్య దేశాల సమక్షంలోనే తాము తప్పనిసరిగా ప్రతీకారం తీర్చుకుని తీరుతామని ప్రకటించారు. పైగా ఉగ్రమూకలకు సహకరిస్తోన్న ఇరాన్‌కు ఘాటైన హెచ్చరికలు వెలువరించారు. ఇరాన్‌లోని సుదూర ప్రాంతాలు కూడా తమ సైనిక శక్తుల రాడార్ పరిధిలో ఉన్నాయని, తమ టార్గెట్‌ను తప్పించుకుని ఇరాన్‌లోని ఏ ప్రాంతం సురక్షితంగా లేదని కూడా ఆయన హెచ్చరించారు. పనిలో పనిగా ఆయన ఐరాస తీరు తెన్నులను, శాంతివచనాలకు దిగుతున్న అమెరికా,



మిత్రదేశాలను కూడా దునుమాడాడు. ఐరాసలో ఆయన ఘాటైన ప్రసంగం ముగిసిన వెంటనే అంతకు ముందే అంతా సిద్ధం చేసుకుని ఉంచిన దాడుల ప్లాన్ మేరకు ఇజ్రాయెల్ అత్యంత భీకర స్థాయిలో బీరూట్‌లోని హెజ్‌బొల్లా కంచుకోటను దెబ్బతీసింది. ఇక్కడ జరిపిన దాడులు అత్యంత శక్తివంతమైనవి.

మిగతా 8లో..

## పేదల ఇళ్లు కూల్చడం సరికాదు

### ఎంఎల్‌ఏ దానం నాగేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా కూల్చివేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఏ దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చడం సరికాదన్నారు. హైడ్రా కూల్చివేతలపై మాట్లాడుతూ "స్లమ్‌ల జోలికి వెళ్లొద్దని ముందే చెప్పాను" అని అన్నారు. . జలవిహార్, ఐమాక్స్ వంటివి చాలా ఉన్నాయని, పేదల ఇళ్లను కూల్చడం మాత్రం సరికాదని అన్నారు. మూసీ నిర్వాసితులకు కౌన్సెలింగ్ ఇవ్వాల్సిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఖాళీ చేయించాల్సిందన్నారు. ఎప్పుడో డిసైడ్ చేసిన బఫర్ ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇప్పుడు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఇళ్లకు రెడ్‌మార్క్ వేయడం కచ్చితంగా తొందర పాటు చర్యేనని వ్యాఖ్యానించారు. కూల్చిన ఇళ్లకు అక్కడే నివాసాలు కల్పించడం మంచిదని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకెళతానని దానం నాగేందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని దానం నాగేందర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ త్వరలో కనుమరుగు కాబోతోందని, అతి త్వరలో ఆ పార్టీకి చెందిన 10 మంది ఎంఎల్ఎలు రెడీగా ఉన్నారని తెలిపారు. తాము పార్టీ మారడంపై పెట్టిన కేసును

మిగతా 8లో..

TIMES OF VARTHA (30-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/30/2024 6:13 AM Page 2



## దుర్గ భవాని మండప నిర్మాణానికి భూమిపూజ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

దుర్గ భవాని మండపం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అమ్మవారి నవరాత్రుల పురస్కరించుకొని మాక్లూర్ కేంద్రములో యువజన సంఘం ఆధ్వర్యములో, దుర్గభవానిమాత మండప నిర్మాణానికి సురేష్ శాస్త్రి భూమి పూజ చేయించారు.విగ్రహదాత మనోహర్ యాదవ్, యువ జన సంఘం అధ్యక్షులు కుడుకల నర్సయ్య కొబ్బరి కాయలుకొట్టి, నవరాత్రులలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని కోరుకున్నారు. కార్యాక్రమంలో ఎల్లప్పుడు యువజన సంఘం సభ్యులకు,దసరానవరాత్రుల సందర్భముగా సహాయ సహకారాలు అందిస్తూ, ఉండే మల్లయ్యగారి రమణా రావు. విష్ణు గౌడ్, నరేష్, మనోహర్, సందీప్ యాదవ్,రత్నాకర్, ప్రవీణ్, శశాంక్, రవి యాదవ్,సాగర్,తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి





**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**పోచంపాడ్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ, రాత్రి బస**

**ఉదయాన్నే రోల్ కాల్, పాల నాణ్యత పరిశీలన**

**ఖో ఖో ఆటను ఆసక్తిగా వీక్షించిన కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించేలా హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని వసతులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో కలిసి గురుకులంలోనే రాత్రి బస చేశారు. ఆదివారం వేకువజామున విద్యార్థుల రోల్ - కాల్ ను పరిశీలించారు. విద్యార్థుల కోసం తెచ్చిన పాల నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణ కోసం జాగింగ్, వామప్ చేపించిన తీరును పరిశీలించారు. ఖోఖో ఆడేందుకు సిద్ధమైన విద్యార్థులను కలెక్టర్ పరిచయం చేసుకుని, వారి ఆటను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులకు పలు సదుపాయాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి వాటిని సమకూర్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో రాత్రి బస చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**స్టడీ అవర్స్, భోజన వసతి సదుపాయాల పరిశీలన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం రాత్రి బస చేశారు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసాగుతుండడాన్ని గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ కె. సురేందర్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ ఉన్నారు.

## పిఈటి పోస్టుల రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాలి



**టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన ఉద్యోగార్థులు**

**పోస్ట్ ల రిక్రూట్మెంట్ ను త్వరగా పూర్తయ్యేలా చూస్తాం**

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

టిజిపిఎస్సీ - తెలంగాణ గురుకుల 16/2017 నోటిఫికేషన్ లో పేర్కొన్న 616 పి ఈ టి పోస్టుల రిక్రూట్మెంట్ ను త్వరగా పూర్తి చేయాలని గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను ఉద్యోగార్థులు కలసి విన్నవించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 2017 లో నోటిఫికేషన్ ఇచ్చి వారి ప్రభుత్వకాలం పూర్తి అయ్యేంతవరకు కూడా రిజల్ట్ ను ప్రకటించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈనెల 19వ తేదీన రిజల్ట్ ను ప్రకటించి మెరిట్ లిస్టును కూడా తయారు చేశారు. మెరిట్ సంపాదించలేని వారు కోర్టులకు వెళ్లి అక్రమంగా రిక్రూట్మెంట్ ను ఆపాలని చూస్తున్నారని, కావున వెంటనే ప్రభుత్వం ఈ రిక్రూట్మెంట్ ప్రక్రియను పూర్తి చేసి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరడంతో టిపిసిసి అధ్యక్షుడు సదరు అధికారులతో తక్షణమే మాట్లాడి వారి సమస్యకు దసరా పండుగ లోపు పరిష్కారం ప్రభుత్వం చూపిస్తుందని తెలిపారు. ఆయన చొరవకు ఉద్యోగార్థులు హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు.

## కులరహిత సమాజంకై పోరాడుదాం



**ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలం బోర్గాం కే గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించిన సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపులో భాగంగా ఈరోజు బోర్గాం ( కే ) గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. భారతదేశంలో కుల వ్యవస్థ నిచ్చెన మెట్ల లాగా ఉందని కుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించినప్పుడే దేశం పురోగతి చెందుతుందని భూమయ్య అన్నారు. కానీ పాలకవర్గ పార్టీలు కులాల మధ్య చిచ్చులు పెట్టి కులాలను రోజురోజుకు పెంచి పోషిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే 152 సంవత్సరాల క్రితం సత్యశోధక్ సమాజ్ స్థాపించి దేశంలో కుల నిర్మూలనకై అనేక కార్యక్రమాలు నిర్వహించినారు. బ్రాహ్మణీయ భావజాలం మనదేశంలో రోజురోజుకు పెరుగుతుందే తప్ప తగ్గడం లేదని కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు పరువు హత్యల పేరా మనుషుల్ని చంపుతున్నారు. ఇది అతి ఘోరమైన చర్య అని భూమయ్య అన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వాలు కుల నిర్మూలన కై పాటుపడాలని కులం మతం మనుషులను విద్వేషాలకు రెచ్చగొట్టుతున్నాయి. కావున మనమందరము కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల్లో పాల్గొని కుల వ్యవస్థ రూపు మాపు కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మాకులూరు మండల అధ్యక్షులు తడకల కృష్ణ గౌడ్, ప్రగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాధా, ఏఐకేఎంఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు, పిడిఎస్ యు నాయకురాలు దేశెట్టి స్నేహిత, రైతు కూలీ సంఘం నాయకులు రాపాని గంగాధర్, నాయకులు దేశెట్టి శ్రీనివాస్, రాంపురం రాజేశ్వర్ పల్నాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఉమ్మడి నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ జట్ల ఎంపికలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగ మోహన్ చక్రు, పింజ సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు అక్టోబర్ 1వ తేదీన ఆర్మూర్ లోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలుర పాఠశాలలో ఉమ్మడి జిల్లాల సీనియర్ మేన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్ల ఎంపికలు ఉంటాయన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డ్ తో ఉదయం 10 గంటలకు జిల్లా హ్యాండ్బాల్ కోశాధికారి గట్టడి రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్ కు రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 9642535535 నెంబర్ కు ఫోన్ చేసి సంపాదించాలన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్‌కు గణేష్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన జిల్లా క్రీడాకారుడు ఎం. గణేష్ ను జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండ లోని జే ఎన్ స్టేడియంలో జరిగిన 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన గణేష్ అక్టోబర్ 3 నుంచి హైదరాబాదులో జరగబోయే జాతీయస్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు కోలు గంగ మోహన్ చక్రు క్రీడాకారున్ని శాలువాతో సత్కరించి అభినందించారు. గణేష్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, హ్యాండ్ బాల్ సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి సుధాకర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లడ్డూ మహా ప్రసాదన్ని కల్తీ చేయించిన జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

**నిజామాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు దేగం యాదగౌడ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తిరుమల తిరుపతి శ్రీవారి పుణ్యక్షేత్ర లడ్డు మహాప్రసాదాన్ని కల్తీ చేయించిన జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు దేగం యాద గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రం ఎన్టీఆర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన ప్రదర్శన చేపట్టారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షు దేగాం యాదగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హిందువులు ఎంతో భక్తిగా కొలిచే తిరుమల శ్రీవారి లడ్డును పంది కొవ్వు, జంతువుల నెయ్యి, బొక్కల నూనె నుంచి మహాప్రసాదన్ని తయారు చేసి అపవిత్రం చేసి కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, కల్తికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించాలని అన్నారు. తిరుమల పుణ్యక్షేత్రాన్ని కాస్త టూరిస్ట్ ప్లేస్ గా మార్చి అందిన కాడికి దోచుకొని చివరికి లడ్డును కూడా కల్తి చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందించే సేవలను ప్రతి దాంట్లో ధరలు పెంచి అన్య మతస్తులకు అధికారాన్ని అప్పగించడాన్ని మండి పడ్డారు. అన్య మతస్తులు తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమతస్తులకు ఉంచరాదని డిమాండ్ చేశారు. వై. వి. సుబ్బారెడ్డిని, కరుణాకర్ రెడ్డి ప్రధాన పాత్రగా ఉంచి తిరుమల పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేశారని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, అంబిక సత్యనారాయణ, బ్రహ్మానంద చారి, బొబ్బ నరసింహ రావు, దంతాల ఆనంద్, పాశుల రాజు, శ్రీనివాసరావు, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, నవాతి నరసయ్య, మల్లారెడ్డి, కోటి, నాగేశ్వర్ రావు, సాయిబాబు, మల్లేష్ గౌడ్, స్వామి, ఇప్పలపల్లి విష్ణు, రమేష్, శ్రీహరి కుంచం, శేఖర్, జాఫర్, లక్ష్మీ యాదవ్, సర్ఫరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాల సంస్కృతిని ప్రపంచ దేశాలు అనుకరిస్తున్నాయి









### మానసిక, శారీరిక ఆరోగ్యం యోగా ద్వారా సాధ్యం

### గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

మన భారతదేశ సంస్కృతిలో పుట్టిన యోగాసనాలను ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఇదే సంస్కృతిని అనుకరిస్తున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న 5వ రాష్ట్రస్థాయి యోగాసన పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా నిర్వాహకులతో కలిసి ఆయన జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగాలో ఎన్నో రకాలు ఉన్నాయని వాటి వివరాలను విశదీకరించారు. అంతేకాకుండా మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ నుంచి యోగాకు గుర్తింపు ఉందని, ఇందులో ప్రతిభ చాటిన ప్రతిభావంతులైన సాధకులకు ఈ సర్టిఫికెట్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్లు సైతం మెరుగుగా ఉంటాయన్నారు. అయితే మన భారతదేశంలో పుట్టిన ఈ యోగ ఆరోగ్య సూత్రంగా ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఆచరణలో ఉంచుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. దీంతోపాటు మన భారత సంస్కృతిలో ప్రసిద్ధి చెందిన యోగా, కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాంశాలలో ఎంతో మంది ప్రతిభావంతులైన ప్రయోజకులు ఉన్నారని గుర్తు చేశారు. మన దేశ ప్రసిద్ధి చెందిన ఈ క్రీడలను, మన సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన సూచించారు. దీనికోసం ఈ క్రీడల పట్ల ఆదరణను మరింత పెంపొందించేందుకు సంఘ బాధ్యులు క్షేత్రస్థాయి నుంచి కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అతివేగంగా అభివృద్ధి చెందుతుందని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో యోగ ద్వారా మన దేశానికి ఎంతో విశిష్టత పెరిగిందన్నారు. నిరంతరం యోగ సాధన చేయడంతో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటామని గుర్తు చేస్తూ ఈ రెండూ ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యవంతుడు అని గుర్తించవచ్చని తెలిపారు. మానసిక, శారీరిక ఆరోగ్యం అవి రెండు యోగా ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. దానికి తోడు నిరంతరం ధ్యానం సైతం ఆచరించాలని సూచించారు. భారత ప్రధానమంత్రి సైతం యోగ ను ప్రోత్సహించేందుకు దానిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పలు సందర్భాలను గుర్తు చేశారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా యోగా సాధకులు చేసిన వివిధ యోగాసనాల భంగిమలను వీక్షించిన ముఖ్య అతిథి డాక్టర్ భూపతిరెడ్డి మంత్రముగ్ధులయ్యారని ఈ సందర్భంగా తెలుపుతూ ఆసనాలు ప్రదర్శించిన సాధకులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. వారిని తీర్చిదిద్దుతున్న శిక్షకులు, గురువులను సైతం ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న సాధకులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని ఓటమి చెందినప్పటికీ నిరాశ పడవద్దని సూచించారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, నిజామాబాద్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచందర్, బాల శేఖర్, సంయుక్త కార్యదర్శి సంగీత, కోశాధికారి భూమా గౌడ్, సభ్యులు హరన్ శ్రీనివాస్, జ్యోతి, తేజస్విని, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ల పేరుతో సెలవు దినాల్లో మొరం తరలింపు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మొరం మాఫియా,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కనుసన్నల్లో గుట్టలు, కొండలను తవ్వేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరిట ముసుగు కప్పి మొరం దందాకు దర్జాగా తెరలేపుతున్నారు. ప్రకృతి సంపద హరించుకుపోతున్నా.. ప్రశ్నించాల్సిన అధికారులు, అడ్డుకోవాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది. గుట్టల మాయం వెనక రెవెన్యూ అధికారుల పాత్ర కీలకంగా మారింది.రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా గుట్టలను తవ్వేస్తున్నారు.పనిదినాలు, సెలవుదినాలు అనే తేడా లేకుండా మొరం తవ్వకాలు జరుపుతూ రవాణా చేస్తున్నారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో ఓస్టోన్ క్రషర్ మిషన్ యజమాని కంకర క్రషింగ్ దందా కొనసాగిస్తూనే మొరం దందా సైతం నిర్వహిస్తున్నాడు. అయితే మొరం తరలింపు మాత్రం ఆదివారాల్లో అనుమతులు ఉండవు.కానీ గత మూడు వారాలుగా ఆదివారాల్లో సైతం మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ ను వివరణ కోరేందుకు ఫోన్ లో సంప్రదించగా అందుబాటులో లేకుండా పోయారు. అయితే ఇదంతా సంబంధిత అధికారులు అండదండలతోనే కొనసాగుతుందని పలువురు పేర్కొంటున్నారు. రెవెన్యూ అధికారులకు తెలియకుండా సెలవు రోజుల్లో మొరం తరలింపు ఉండదని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణాల కోసం తమకు మొరం కావాలంటే సవాలక్ష కొర్రీలు పెట్టె అధికారులు ఇలాంటి అక్రమార్కులకు మాత్రం అడ్డు చెప్పడంలేదు. ఇక ఒక్క టిప్పర్ మొరం కావాలంటే 4వేలకు పైమాటే అని పలువురు పేర్కొంటున్నారు.

# ఉచిత హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 వరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న సేవా మహాయజ్ఞంలో భాగగా ఆదివారం నిజామాబాద్ నగరంలోని 51వ డివిజన్ బురుడు గల్లి మేదరి సంఘం వద్ద బీజేపీ ఖిల్లా రామ్ మందిర్ మండల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఆ మహనీయుని జన్మదినం సందర్బంగా భారతీయ జనతా పార్టీ సేవా మహాజ్ఞానం కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ, దుపట్ల పంపిణి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ అర్బన్ 51వ డివిజన్ బురుడు గల్లీలో బీజేపీ ఖిల్లా రామ్ మందిర్ మండలం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కాంపును ప్రారంభించారనీ తెలిపారు. భారతదేశన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవకార్యక్రమాలు నిర్వహించి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, మండలం అధ్యక్షుడు పుట్ట వీరేందర్, 51వ డివిజన్ నాయకులు శ్రీనివాస్, రామడుగు భగత్, పోలీస్ శ్రీనివాస్, ఇందూరు నరేష్, కిట్టు, మఠం పవన్, ఆనంద్, పవన్ ముందడ, నాయకులు, కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నకిలీ నక్సల్ హల్చల్



### తుపాకీతో బెదిరించి రూ.35 వేలు వసూలు

. టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో నకిలీ నక్సల్స్ హల్చల్ సృష్టించారు. బైక్ నుంచి జారి పడ్డామని, వైద్యం కోసం ఆర్ఎంపి అడ్రస్ చెప్పమని, కొన్ని మంచినీళ్లు ఇవ్వండి అంటూ గ్రామానికి చెందిన సుధాగని వెంకటయ్యను శుక్రవారం అర్థరాత్రి నమ్మించి ఇంట్లోకి చొరబడ్డారు. నక్సలైట్లమని బెదిరించి ఎవరికైనా చెప్తే చంపేస్తామంటూ తుపాకీతో బెదిరించి 35 వేల రూపాయలను వసూలు చేశారని బాధితుడు వెంకటయ్య తెలిపాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఘూన్సీ తెలిపారు. అలాగే అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనపడితే మాకు తెలియపరచాలని, లేదంటే 100కి డయల్ చేయాలని సూచించారు.

# మానాల ట్రస్టు ద్వారా క్రీడల ప్రోత్సాహానికి సహాయం అందిస్తాం







### డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించేందుకు మానాల ట్రస్ట్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. కమ్మర్పల్లి మండలంలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా నిర్వాహకులను, క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా యూనివర్సిటీలను ఏర్పాటు చేసి ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్స్ సాధించడమే లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. కమ్మర్పల్లి మండల కేంద్రంలో రాబోయే ఐదు సంవత్సరాలు క్రీడల నిర్వహణ కొరకు నిర్వాహకులకు రూ.25వేలు, ఛాంపియన్ గా నిలిచిన మొదటి పాఠశాలకు రూ.10వేలు, రెండవ విజేతకు రూ.5వేలు మానాల ట్రస్టు ద్వారా అందిస్తామని మానాల మోహన్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఛాంపియన్ గా నిలిచిన చౌటుప్పల్ ఉన్నత పాఠశాలకు పదివేల రూపాయలు బహుమతిగా అందజేశారు. వచ్చే సంవత్సరం నుంచి క్రీడా నిర్వాహకులకు రూ.25వేలు, మొదటి విజేతకు రూ. 10వేలు, రెండవ విజేతకు రూ.5వేలు అందిస్తామని మానాల మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్టి "హృదయం" ఆరోగ్యం పదిలం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ (గుండే) దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ లో గల ట్రాఫిక్ కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి అవగాహన సదస్సు, ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి నారాయణ, వక్తలుగా రోటరీ సభ్యుడైన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రావు, ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది దైనా దిన చర్యలో భాగంగా ఎన్నో ఒత్తిడిలు, ఒడిదుడుకులను ఎదుర్కొంటారని అన్నారు. ఇంతే కాకుండా దుమ్ము, ధూళి వంటి వాతావరణంలో వారి కార్యచరణను కొనసాగిస్తారని, ప్రత్యక్షంగా పరోక్షంగా సంఘానికి సంఘ ప్రజలకు విశేష సేవలందిస్తున్నారని మొదటగా వారికి అభినందనలు తెలిపారు. ఈ ఒడిదుడుకులను, ఒత్తిడిలను ఎదుర్కొనేందుకు రోజువారి దినచర్యలో కచ్చితంగా పౌష్టికమైన ఆహారం, తగిన సమయం వ్యాయామానికి కేటాయించాలని, ఒత్తిడిని ఎదుర్కోవడానికి యోగా, ధ్యానం వంటి చర్యలను కూడా అలవర్చుకోవాలని కోరారు. తదనంతరం సిబ్బందికి ఆరోగ్య శిబిరంలో భాగంగా బీపీ, ఈసీజీ, డయాబెటిస్, ఛాతికి సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కార్యదర్శి గంగా రెడ్డి, కార్య నిర్వహణ అధికారి గురు ప్రీత్ సింగ్, పవన్ పాండే, జితేంద్రమాలాని, బాబురావు, జుగల్ సోనీ, రమేష్ గిల్డా, పార్సి రాజేశ్వర్, గోపాల్ రెడ్డి శ్యామ్ అగర్వాల్, రాజ్కుమార్ సుబేదార్, ఆకుల అశోక్, అతుల్ మంగే, ధీరజ్ రెడ్డి, జుగల్ జాజు, సాగర్ మలాని, రామకృష్ణ, హరిప్రసాద్, ఆస్పత్రి సహాయక సిబ్బంది, ట్రాఫిక్ చందర్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 30న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించూ ధర్నాకు అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం, రాష్ట్ర నాయకుడు గజ్జి మల్లేష్ లు కోరారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో గజ్జి మల్లేష్ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు డి బ్రహ్మానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ లు, మూడు నేర చట్టాల రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు గనులు, రైల్వే, ఎల్ఐసి, టెలికాం, బిఎస్ఎన్ఎల్, బ్యాంకు తదితర వాటిన్నింటిని ప్రైవేటుపరం చేయడాన్ని, పెట్టుబడిదారులకు అమ్మి వేయడాన్ని తక్షణమే ఆపాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికులు ఎలాంటి హక్కులు లేకుండా, శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పనిచేయాల్సిన రోజులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేక పరిశ్రమాలలో బోనస్, పెన్షన్, ఈఎస్ఐ, ఈపీఎఫ్, పని భద్రత అమలు కావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కనీస వేతనాల జీఓ లను తోపాటు పెండింగ్లో ఉన్న 73 షెడ్యూల్డ్ రంగాలకు సంబంధించిన జిఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియాలో చెల్లించినట్లుగా వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సంవత్సరాల కొద్దీ కనీస వేతనాలు లేక, పని స్థలాల్లో సౌకర్యాలు లేక, వెట్టిచాకిరి చేస్తూ, శ్రమదోపిడి కి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముత్యాల వెంకటేష్, నర్సయ్య, అప్పారావు, నాగరాజు, మల్లయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
30-09-2024


# గీతన్నలని చల్లగా చూడాలి కంఠమహేశ్వర స్వామి



**పెద్ద గౌడ్ చీకటి శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కులవృత్తిలో భాగంగా తాటి వనంలో తాటి చెట్లను ఎక్కుతూ కల్లు తీస్తూన్న గీతా కార్మికులను చల్లగా చూడాలిని కంఠమహేశ్వర స్వామిని కోరినట్లు ఖానాపురం పెద్ద గౌడ్ చీకటి శ్రీనివాస్ తెలిపారు. తొర్రూరు మండలం ఖానాపురం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద గీతా కార్మికులతో కలిసి ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా మిద్దెలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం పెద్ద గౌడ్ చీకటి శ్రీనివాస్, సార్ కొల్ల గౌడ్ చీకటి బిక్షం, గౌడ సొసైటీ అధ్యక్షులు మాచర్ల రమేష్, ఉపాధ్యక్షుడు కుర్ర వెంకటయ్య, గ్రామానికి చెందిన గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



**అధ్యక్షులు పూసపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు అక్కెనపల్లి రాములు**

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన కార్యాలయంలో తుంగతుర్తి పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ గారి నూతన విగ్రహం తుంగతుర్తి పట్టణంలో ఏర్పాటు చేసుకునేందుకు జరిగిన సమావేశంలో నూతనహావిగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన విగ్రహ నిర్వాహన కమిటీ అధ్యక్షుడు పూసపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి రాములు, మడిపెద్ది వెంకన్న, ప్రధాన కార్యదర్శి, వడ్లకొండ వెంకన్న, కోశాధికారి, నారాయణదాసు నాగరాజు, సంయుక్త కార్యదర్శి, నారాయణదాసు సోమయ్య, సహాయ కార్యదర్శి వడ్లకొండ రమేష్, అక్కెనపల్లి నరేష్, పూసపల్లి అంజయ్య, అమనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ విజేతలకు మెడల్స్ బహూకరించిన భూపతిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి యోగా ఛాంపియన్షిప్ లో విజేతలుగా నిలిచిన ప్రతిభావంతులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో గల మున్నూరు కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ యోగ ఛాంపియన్ పోటీలలో భాగంగా మొదటి రోజు సీనియర్ మేన్ అండ్ వుమెన్ విభాగంలో పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి మూడు స్థానాలు సాధించిన విజేతలకు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను అందజేసి నాలుగో స్థానంలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్, కార్యదర్శి బాల శేఖర్, సంయుక్త కార్యదర్శి సంగీత, కామారెడ్డి జిల్లా కార్యదర్శి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ మేళాకు విజయ్ విద్యార్థి హన్సిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



తెలంగాణ రాష్ట్ర స్థాయి సైన్స్ మేళాకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్ విద్యార్థి సి. హెచ్. హన్సిక ఎంపికైనట్లు కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. ఇటీవల నిర్వహించిన 28వ జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా జరిగిన సైన్స్ మేళాలో "అడలీసెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాం" అనే అంశంపై పదవ తరగతి చదువుతున్న హన్సిక తయారు చేసిన పోస్టర్ ప్రథమ స్థానం సాధించింది. దీంతో రాష్ట్ర స్థాయి సైన్స్ మేళాకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ హై స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత చేతుల మీదుగా హన్సిక ను ప్రశంస పత్రంతో అభినందించారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు గురువులపైనే ఉంది

**ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డు విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

**వ్యవస్థలో గురువులకు ప్రత్యేక స్థానం**

**అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ**

**ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం**

**250 మందికి పైగా ఘనంగా సన్మానాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రికగ్నైజేడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నిజామాబాద్ నగర శివారులోని బృందావన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యను అభ్యసించే విద్యార్థుల బంగారు భవిష్యత్తు వారి విద్యను నేర్పే గురువులపైనే ఉందని, సమాజంలో ఉపాధ్యాయులకు వారికంటూ ప్రత్యేక స్థానం ఉ ఒదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురువులపైనే ఆధారపడి ఉ ఒదన్నారు. పైవేటు ఉపాధ్యాయుల హెల్త్ కార్డు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. జాతీయతా భావం పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ.. వ్యవస్థలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురువులపైనే ఆధారపడి ఉందన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు అండగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లావ్యాప్తంగా 250 ప్రైవేటు పాఠశాలల నుంచి ఒక్కో పాఠశాలకు ఒకరు చొప్పున మొత్తం 250 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ దుర్గా ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, ప్రతినిధులు యాదగిరి శేఖర్ రావు, రాఘవేంద్ర రెడ్డి, స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్, కార్యదర్శి అరుణ్, మధు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం



**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మల్లెపాక రవీందర్**

టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్,2024 కి గాను రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై శనివారం సుర్యాపేట జిల్లా కేంద్రంలో లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన అవార్డు కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ నా కృషిని,పనితీరును,ప్రతిభను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసినందుకు -అక్షర ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్-తెలంగాణ, సూర్యాపేట గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# విడిసి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్పహాడ్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు గ్రామస్తులు బోనాలను సమర్పించారు. ఈమేరకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయా కుల సంఘాల సభ్యులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్ళి గ్రామ శివారుల్లో గల గ్రామదేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా దసరా పండగకు ముందు పోచమ్మ, గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పాడి పంటలు, ప్రజల ఆయురారోగ్యాలు బాగుండాలంటూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కులాల గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్ లో ప్రసవం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రానికి చెందిన ఓ గర్భిణి ఆదివారం 108 అంబులెన్స్ లో ప్రసవించింది. బీసీ కాలనీకి చెందిన గర్భిణి గంగోత్రికి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 కు సమాచారమిచ్చారు. దీంతో వెంటనే చేరుకున్న సిబ్బంది అంబులెన్స్లో కోటగిరి పీహెచ్సీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో పైలట్ వినోద్, ఈఎన్టి రవి, మహిళకు ప్రసవం చేశారు. ఆడ శిశువు జన్మించగా.. తల్లి,పాప, క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన డిఎస్ మెమోరియల్ టోర్నమెంట్





**సినీ హీరో ఆకాష్ పూరి జగన్నాథ్ చేతుల మీదుగా ట్రోఫీల బహూకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ధర్మపురి శ్రీనివాస్ స్మారకర్థం నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ మినీ స్టేడియంలో గత ఐదు రోజులపాటు పండుగ వాతావరణంలో కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, ఖో ఖో క్రీడాంశాలలో పోటీలు జరిగాయి. సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ పర్యవేక్షణలో జరిగిన ఈ టోర్నమెంట్ చివరి రోజు ముగింపు కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరో ఆకాష్ పూరి జగన్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సినీ హీరో ఆకాష్ పూరి జగన్నాథ్ ను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ధాత్రిక గౌతమ్, సభ్యుడు ధర్మపురి సురేందర్, డి. సాయిలు, పుప్పాల శోభ, క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు అమర్ వీర్ రెడ్డి అబ్బాయి మోహన్, వెంకట్ రాములు, అనురాధ, కవిత, అనిత, కల్పన, ప్రతిభ, వినోద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతల వివరాలు

ఖోఖో పాఠశాలల స్థాయి బాలుర విభాగంలో ఎంజేపీ కంజర విన్నర్, టిజిఎంఆర్ఎస్ చందూర్ రన్నర్, కబడ్డీ జూనియర్ కాలేజీ బాలుర విభాగంలో విన్నర్ ఎంజెపి ధర్మారం, రన్నర్స్ టిఎంఆర్ఎస్ నిజామాబాద్, కబడ్డీ జూనియర్ కాలేజీ బాలికల విభా గంలో టిటిడబ్ల్యుయు ఆర్ జెసి ఇందల్వాయి విన్నర్, రన్నర్స్ గా ఎంజెపిటిజెసి దాసనగర్, కబడ్డీ పాఠశాలల స్థాయి బాలుర విభాగంలో విన్నర్స్ గా కాకతీయ ఒలంపియాడ్, రన్నర్స్ గా ఎంజెపి ధర్మారం, కబడ్డీ పాఠశాలల స్థాయి బాలికల విభాగంలో టిటిడబ్ల్యుఆర్ఎస్ ఇందల్వాయి విన్నర్ గా, రన్నర్స్ గా టిజిఆర్ఎస్ పోచంపాడ్, బాస్కెట్బాల్ పాఠశాలల స్థాయి బాలుర విభాగంలో విన్నర్స్ నిర్మల హృదయ హైస్కూల్ నిజామాబాద్ విన్నర్ గా, రన్నర్స్ గా ఇందూరు హైస్కూల్ నిజామాబాద్, బాస్కెట్ బాల్ హైస్కూల్ బాలికల విభాగంలో విన్నర్స్ గా నిర్మల హృదయ స్కూల్, రన్నర్స్ గా ఇందూరు హైస్కూల్ నిజామాబాద్.

# ఇంచార్జ్ ఎంపీడీఓగా ట్రైని ఐఎఎస్

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల ఎంపీడీఓ గా ట్రైని ఐఎఎస్ సంకేత్ కుమార్ నియమితులైయ్యారు. ఇప్పడి వరకు ఎంపీడీఓగా యున్న క్రాంతి స్వంతపనులపై లాంగ్లెవ్ పై వెళ్లారు. దానితో ఎంపీడీఓ గా సంకేత్ కుమార్ నేడు బాధ్యతలు చేపడుతారని ఎంపీఓ టి శ్రీనివాస్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
30-09-2024


## కాంగ్రెస్ లో చేరిన విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సమక్షంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి, పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో నస్పూర్ పట్టణ కార్పెంటర్ సంఘం గౌరవ అధ్యక్షుడు తొలికుంట్ల శ్రీనివాసచారి, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సజ్జనకు జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజేశం చారి, కోశాధికారి మాటూరి సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులు శ్రీమంతుల రాజవీరు చారి, స్వర్ణకార సంఘం నస్పూర్ మాజీ అధ్యక్షుడు శ్రీ రామోజీ సంతోష్ చారి, స్వర్ణకార సంఘం వ్యవస్థాపకులు తొలికుంట్ల రాజా చారి, జిల్లా నాయకుడు మునిగంటి శ్రీనివాస్ చారి, శ్రీరామోజు రాజా మొగిలి చారి లు కలరు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టల రమేష్ చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మియాపూర్ వీరా చారి లు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

### ఎస్సికేయు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాటలో భాగంగా సెప్టెంబర్ 30న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ కోరారు. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పి ఓసిపి ఓబిలో పని చేస్తున్న బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన జిఓ లను సవరించి వేతనాలు పెంచకపోవడంతో, చాలీచాలని వేతనాలతో కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీఓ లను సవరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం 2007 నుండి కనీస వేతన జీఓ లను సవరించలేదన్నారు. తెలంగాణ ఏర్పడితే బతుకులు మారతాయని ఆశపడ్డ కార్మిక వర్గానికి నిరాశ ఎదురయిందని ఆరోపించారు. మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో కనీసం కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని సైతం గుర్తించని పరిస్థితి ఉండేదన్నారు.




ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల గురించి, వారి వేతనాలు గురించి పదేపదే మాట్లాడుతున్నా, కనీస వేతనాల జీఓ లను విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేల తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం హామీ ఇచ్చిన, తొమ్మిది నెలలు గడుస్తున్న వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీఓ లను విడుదల చేసి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబి బ్లాస్టింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వెంకట్, తిరుపతి, సతీష్, గోపాల్, రమేష్ లు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాల శ్రీ ఆవిష్కరణ






టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పరిగి ప్రేమల –శంభు రెడ్డి కరకములచే శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. అక్టోబర్ 3 నుండి 12 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి అలంకరణ సమర్పించే చీర, నైవేద్యములు, కరపత్రాలలో వివరించడం జరిగింది .ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల మహోత్సవములు చేపట్టనున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశి సంతోష్ శర్మ, విజయ్, సరస్వతి మాలాధారణ గురు స్వామి డాక్టర్ కోత్వాల్ తుకారం, గండిపేట్ శ్రీనివాస్, బచ్చు శివకుమార్ గుప్తా, బెజగం వినయ్ కుమార్ గుప్తా, వనం గంగాధర్, కృష్ణారెడ్డి, బుస నవీన్ కుమార్ గుప్తా, అంబిలిపూర్ రాజు తో పాటు తదితర భక్తులు పాల్గొన్నారు.

## పంటపొలాల్లో కరెంట్ షాక్‌తో రైతుకూలీ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



అడవి పందుల రక్షణ కోసం పంటపొలం చుట్టూ వేసిన ఫెన్సింగ్ కు విద్యుత్ తీగలు అమర్చగా అదే ఫెన్సింగ్ ఆ కూలీరైతు పాలిట శాపంగా మారింది విద్యుత్ సరఫరాను తొలగించేందుకు వెళ్లిన ఆకూలీరైతుకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులోని పంటపొలాల్లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి..ఠాణాకలాన్ గ్రామానికి చెందిన సిద్ధప్ప అనే కౌలురైతు తన వరిపొలంలో అడవి పందులతో రక్షణ కోసం శనివారం రాత్రి పొలం చుట్టూ ఓ వైరుతో కరెంట్ షాక్ పెట్టాడు. ఆదివారం తనకు వేరే పనులుండడంతో పోశెట్టి (35) అనే రైతుకూలీకు వరిపంటకు పెట్టిన కరెంట్ సరఫరాను తొలగించాలని పంటచేనుకు పంపాడు. ఈక్రమంలో పోశెట్టి ఫెన్సింగ్ కు పెట్టిన కరెంట్ వైరును తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి విద్యుత్ సరఫరా ఉన్న ఫెన్సింగ్ వైరుపై పడడంతో పోశెట్టి అక్కడిక్కడే మృత్యువాత పడ్డాడు. ఉదయం పొలానికి వెళ్లిన పోశెట్టి మధ్యాహ్నం వరకు తిరిగిరకపోవడంతో కుటుంబీకులు,గ్రామస్తులు వెతుకుతూ పంటపొలం వద్దకు వెళ్లి చూడగా పోశెట్టి విగతజీవిగా పడి ఉండడాన్ని గమనించారు. ఈ మేరకు గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కొయ్యగుట్ట ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ మహోత్సవం

### పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ మండల ప్రజా పరిషత్ పాఠశాల కోయగుట్ట పవర్ బాలరాజ్ ప్రధానోపాధ్యాయుని ఉద్యోగ విరమణ మహోత్సవానికి ఆదివారం రోజున ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ బాలరాజ్ పాత్ర గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పని చేసి ఈరోజు పదవి విరమణ పొందుతున్న బాలరాజ్ వధించ మొదట కౌలా స్ పాఠశాలలో పనిచేసి అక్కడి నుండి వివిధ మండలాల్లో పనిచేసే చివరిగా కొయ్యగుట్ట పాఠశాలలో పనిచేసే పదవి విరమణ పొందుతున్నారు. అదేవిధంగా పవర్ బాల రాజు నిరుపేద విద్యార్థుల చదువు కోసం ఎంతో కష్టపడి విద్యార్థులను చదివించా రని



చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మండల విద్యాధికారి నాగేశ్వరరావు , పిట్ల శ్రీధర్ ,మోహన్ నాయక్ ,అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వేముల బస్తీ, గోపాలవాడలో ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి పార్టీ అని, దీనిలో సభ్యత్వం కోసం ప్రతి ఒక్కరు 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సూచించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావడానికి, ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు ఎలగందుల కృష్ణమూర్తి, మేన సూరి, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించాలి



### ఐటీ మాఫీ, సొంతింటి కలను నెరవేర్చాలి

### ఎస్సిడబ్ల్యూసి నాయకులు రామగిరి రామస్వామి, అల్లి రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణిలో గత పది నెలల క్రితం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ లు గెలిచి, నెల క్రితమే గుర్తింపు పత్రం తీసుకున్న ఇప్పటివరకు స్ట్రక్చరల్ సమావేశాల జాడలేదని, వెంటనే స్ట్రక్చరల్ సమావేశాల నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలకు రెండు సంవత్సరాల కాలపరిమితే ఉన్నందున మొదటి స్ట్రక్చరల్ సమావేశంలోనే కార్మికులకు అలవెన్సులపై ఐటీ మాఫీ, సొంతింటి కల, మారుపేర్ల మారు తదితర డిమాండ్లను నెరవేర్చి, కార్మికుల మన్ననులు పొందాలని సూచించారు. గత సంవత్సరం లాభాలపై గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ ప్రతిపక్షంలో ఉండగా 35శాతం లాభాల వాటా కొరకు డిమాండ్ చేసి, నేడు 33 శాతం లాభాల వాటా ఇప్పించడం, అందులోనూ పనులు పోగా తీసేసిన లాభం చెల్లించకుండా, సగం లాభాలు పక్కన పెట్టి, మిగిలిన లాభాలపై మాత్రమే 33 శాతం లాభాల వాటా పెంచడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఈ విషయంలో గెలిచిన సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. లాభాలపై 2021-22లో యాజమాన్యం విడుదల చేసిన కరపత్రానికి, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ నాయకులు విడుదల చేసిన కరపత్రానికి తేడాలు ఉన్నాయని, గమనించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం లాభాలపై కార్మికుల ఉన్న అపోహలు పోగొట్టడానికి గతంలో కరపత్రం విడుదల చేసే ఆనవాయితి ప్రకారం ఈసారి గత పది సంవత్సరాల లాభాలు లెక్కలను సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి, కార్మికుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలన్నారు. అదేవిధంగా ఏరియాలో కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏరియాలోని కేక ఓసి తోపాటు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్లు లేని కార్మికులకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటి కిరాయి చెల్లించాలని, కాసీపేట 1,2 గనులకు వెళ్లడానికి కేకే ఓసిపి పక్క నుండి వేసిన రోడ్డు వెంబడి లైటింగ్ ఏర్పాటు చేయడం వంటివి ఏఐటీయూసీ నాయకత్వం ప్రాతినిధ్య సంఘంగా ఉన్నప్పటి నుండి విఫలమయ్యారని, ఇప్పటికైనా గుర్తింపు సంఘంగా ఇలాంటి పెండింగ్ సమస్యలపై స్ట్రక్చరల్ సమావేశాలు తొందరగా నిర్వహించి, సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇతర సంఘాలను విమర్శించడంలో చూపే శ్రద్ధ స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి, కార్మిక సమస్యలు పరిష్కరించడం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంకె వెంకటేష్, జి విద్యాసాగర్, కె చైతన్య రెడ్డి, ఎల్ రమేష్, ఏ అభిలాష్ లు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

### పట్టణ ఎస్ఐ రాజశేఖర్ కు అభినందనల వెల్లువ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన 5 సంవత్సరాల సనా ఫిర్దోష్ ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి కనబడకుండా పోయింది. ఇంటి చుట్టుపక్క పరిసరాలలో వెతికిన తల్లిదండ్రులకు పాప ఆచూకీ లభించకపోవడంతో కంగారుపడిన పాప తల్లిదండ్రులు ఎండి సాజిదా, రియాజ్ లు పట్టణ పోలీసులను ఆశ్రయించడంతో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ హుటాహుటిన స్పందించి, ఆరు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, విస్తృతంగా దర్యాప్తు, తనిఖీలు నిర్వహించి, అతి తక్కువ సమయంలోనే పాపను వెతికి పట్టుకున్నారు. అనంతరం పాపను వారి తల్లిదండ్రులైన సాజీదా, రియాజ్ దంపతులకు అందజేశారు. అంత తక్కువ సమయంలోనే పాప ఆచూకీ కనిపెట్టిన పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కు, పోలీస్ సిబ్బందికి పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎస్సై రాజశేఖర్ కు, సిబ్బందికి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మజీద్ ఖాన్, బ్లూ కోర్టు సిబ్బంది సురేందర్, లచ్చు పటేల్, ఉత్తం వెంకటేష్, ఐడి పార్టీ అజయ్, హెూంగార్డ్ శ్రావణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
30-09-2024


# కోల్ బెల్ట్‌తో కాంట్రాక్టర్ వీరభద్రరావుకు విడదీయరాని బంధం






**టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి**

సింగరేణి కోల్ బెల్టు వ్యాప్తంగా కాంట్రాక్టర్ వీరభద్ర రావు తో విడదీయరాని బంధం కలదని ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, సింగరేణి అధికారులు తెలిపారు. పట్టణంలో వీరభద్ర రావు(కోనేరు) ట్రాన్స్ పోర్ట్ పేరుతో సుపరిచితుడైన కాంట్రాక్టర్ కోనేరు వీరభద్రరావు ఇటీవల అనారోగ్యంతో విజయవాడలోని ఆయన నివాసంలో మృతి చెందగా, ఆదివారం పట్టణంలోని సింగరేణి ఇల్లందు క్లబ్లో ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు మాజీ ఎమ్మెల్యే లు నల్లాల ఓదెలు, బోడ జనార్ధన్, సోత్కు సంజీవరావు లు, పట్టణ ప్రముఖులు వజీర్ సుల్తాన్, మంద తిరుమల్ రెడ్డి, బండి సదానందం యాదవ్, నోముల ఉపేందర్ గౌడ్, సింగరేణి అధికారులు హాజరై, వీరభద్రరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈసందర్భంగా వీరభద్రరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వీరభద్రరావుతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరభద్ర రావు సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ గా పట్టణం తోపాటు సింగరేణి వ్యాప్తంగా మంచి పేరు గడించారని తెలిపారు. అప్పట్లో కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ అంటే సింగరేణి వ్యాప్తంగా వీరభద్ర రావు ట్రాన్స్ పోర్ట్ కు మంచి పేరు కలదన్నారు. పట్టణంలోని ఎంతో మందికి తన ట్రాన్స్ పోర్ట్ లో ఉద్యోగాలు కల్పించడంతో పాటు తన లాగే కోల్ ట్రాన్స్ పోర్ట్ లో రాణించాలనే అనుకునే ఔత్సాహికులకు అవకాశాలు కల్పించడం తోపాటు, వారికి వెన్నుదన్నుగా నిలిచి, సహాయ సహకారాలు అందించారని, అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు కుటుంబ సభ్యులు ఆయన సతీమణి వెంకటరమణమ్మ, కుమారుడు కోనేరు ప్రసాద్ బాబు, మనవళ్లు డాక్టర్ ఫణికుమార్, కృష్ణకాంత్, వికాస్, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి**

పట్టణంలోని ఊరు రామకృష్ణాపూర్ రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1999-2000లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలను మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, ఒకర్ని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని, మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు.వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ, సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## దొంగతనానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్

**టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుధగాని నగేష్ తండ్రి సుధగాని వెంకటయ్య ఇంటికి గత శుక్రవారం రాత్రి నకిలీ తుపాకీతో బెదిరించి రూ.35 వేలు చోరీకి పాల్పడిన ఘటనను తెలుసుకొన్న డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆదివారం సూదగాని వెంకటయ్య ఇంటి వద్దకు చేరుకుని సందర్శించి, పరిశీలించారు. ఘటనపై ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీని వెనుక ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని స్థానిక ఎస్సై జె ఝాన్సీ కి ఎమ్మెల్యే సూచించారు. వారి వెంట చిన్నగూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగారబోయిన శ్రీను, జన సమితి నాయకులు గాడి పెల్లి అనిల్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపెల్లి జీవన్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



### సీపీఎం సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో సుక్క మనమ్మ గత ఐదు ఆరు నెలలు నుండి అనారోగ్యంతో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ 27 తారీకు నాడు మరణించింది కుటుంబ పరిస్థితులు తెలుసుకొని పుట్టపాక సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో 7000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందిలి.పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు గాజుల అంజయ్య,సిపిఎం మండల కమిటీ సభ్యులు శివశెట్టి లాలయ్య మాజీ సర్పంచ్ పిట్ట చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు దొంతగోని అమరేందర్,మాజీ చైర్మన్ పిట్ట గాలయ్య,మాజీ వార్డు మెంబర్ పిట్ట రామచంద్రం , నాయకులు నడికుడి నరసింహ, దొంతగోని శంకరయ్య,మర్రి మల్లారెడ్డి రేలగడ్డ యాదయ్య జోకు వెంకటయ్య సుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఆసనాలు 'అదుర్స్'

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

యోగ సాధకులు ప్రదర్శించిన ఆసనాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న సాధకులు తమదైన శైలిలో యోగాసనాలతో ఆకట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపం వేదికగా ఎన్నడు చూడని యోగాసనాలు చూసేందుకు జిల్లా ప్రజలలో ఆసక్తిని రెట్టింపు చేసింది. శరీరాన్ని తాడులా వంచుతూ కళ్ళు చెదిరే భంగిమలతో చేసిన ఈ ఆసనాలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి అనడంలో సందేహం లేదు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా పురుషుల, బాల బాలికల యోగాసన పోటీలు ఆద్యాంతం ఉత్కంఠబరితంగా సాగాయి.

## రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో పలువురికి ఆత్మీయ సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్టపై వాకర్స్ రీడింగ్ ఆవరణలో ఆదివారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఎంఈఓ లుగా పదోన్నతి పొందిన వారికి, మంచిర్యాల ఎక్సైజ్ సిఐ కి ఆత్మీయ సన్మానం నిర్మించారు. ఇటీవల పీజీహెచ్ఎం నుండి ఎంఈఓ గా పదోన్నతి పొంది, తాండూరు ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ సభ్యుడు ఎన్ మల్లేష్ కు, జైపూర్ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ సభ్యుడు బి శ్రీనివాస్ కు, అదే విధంగా మంథని నుండి బదిలీపై వచ్చి మంచిర్యాల ఎక్సైజ్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న అసోసియేషన్ సలహాదారుడు గురువయ్య కు అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, వీరు మరిన్ని పదోన్నతులు పొందుతూ, జీవితంలో మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఆకుల సత్తన్న, కార్యదర్శులు పుప్పిరెడ్డి రాంరెడ్డి, రవి సాగర్, లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు నీలి శ్రీనివాస్, మాజీ ఎంఈఓ ఆర్ మోహన్, పి రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్, సురేందర్, సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతి, చారి, సందీప్, దత్తాత్రేయులు, పర్వతాలు, మాధవ్, జే సుధీర్, అంకం చంద్రయ్య, అడిచర్ల రాజేశం, మార్కండేయులు, చిందం మొగిలి, ప్రేమ్ రావ్, కే రామస్వామి, ఈ సత్యనారాయణ, విగ్నేష్, కేశెట్టి నరేష్ లు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యదర్శిగా అప్పారావు




**టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని**

మండల పరిధిలోని నాగులవంచ టు ఎంపీటీసీ పరిధిలో గ్రామ కార్యదర్శిగా రైతు అప్పారావు ఎంపికైనారు. మొదటినుంచి సిపిఎం కుటుంబానికి సంబంధించిన అప్పారావు ఎస్ఎఫ్ఐ లోను, డివైఎఫ్ లోను కష్టపడి పని చేసినారు. అతని నియామకం పట్ల గ్రామ ,మండల, జిల్లా సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## .మండల విద్యాశాఖ అధికారిని సన్మానించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దామాల పుల్లయ్యను ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యాయుల సంఘం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మలు ఘనంగా సన్మానించడం జరిగింది.దామాల పుల్లయ్య గతంలో పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ మంచి విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించారని, రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ,మండల నోడల్ ఆఫీసర్ గా తన బాధ్యతను నిర్వహిస్తూ అదే మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతి రావడం సంతోషకరమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## బాన్సువాడ నూతన సీఐ మండలి అశోకుని మర్యాదపూర్వకంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ**

బాన్సువాడ పట్టణ సిఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండలి అశోకుని కోట గల్లి ప్రాంతానికి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసి, ఘన స్వాగతం పలికారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు శాయశక్తుల కృషి చేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోట గల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి లింగం, పత్తి శ్రీకాంత్, మోతిలాల్, గంగాధర్, బిట్ల సురేందర్, కోటగిరి రవికుమార్, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
30-09-2024


# 50 ఏండ్ల విద్యార్థి ఉద్యమాల పోరు పతాక పీడిఎస్‌యూ




**బి.నరసింహారావు పీడిఎస్‌యూ**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.యు. రీసెర్చ్ స్కాలర్**

టైమ్స్‌ఆఫ్ వార్త-బ్యూరో:






లక్ష్య రహిత, గమ్యారహిత చదువులోద్దు మనకు, నిస్సారపు, నిర్జీవపు బ్రతుకులొద్దు మనకు, పద పద నేస్తాం! పోదాం పదశాస్త్రీయ విద్యా సాధనకై, సమసమాజ స్థాపనకై అంటూ తెలుగు రాష్ట్రాల అశేష విద్యార్థి లోకాన్ని పీడీఎస్యూ వెన్నుతట్టి లేపింది. 1974 నుండి 2024 వరకు దేశంలో, రాష్ట్రంలో కొనసాగిన సామాజిక, ప్రజాతంత్ర, అనేక విప్లవ పోరాటాల్లో విద్యార్థులను ప్రత్యక్షంగా క్రియాశీలక భాగస్వామ్యుల్ని చేస్తూ 50 వసంతాలు పూర్తి చేసుకొని 2024 సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరి యంలో స్వర్ణోత్సవ సభలు నిర్వహించుకోవటం అలుపెరుగని పోరాటానికి నిదర్శనం. ఎన్నో ఒడిదుడుకులు, మరెన్నో కుదుపులు, మార్గాలు వేరైనా లక్ష్యసాధన కోసం ఎత్తిన ఉక్కు పిడికిళ్లను మరింత సమోన్నతంగా ఎత్తి పడుతూ 50 ఏళ్ల మైలురాయిని చేరుకోవటం ఎంతో చారిత్రాత్మకం. ఇది ప్రస్తుత, పూర్వ విప్లవ విద్యార్థి శ్రేణులందరికి ఎంతో గర్వకారణం. జీనాహైతో మర్ నా సికో..., కదం కదం పర్ లడ్ నా సీఖో... అంటూ జార్జి రెడ్డి ఇచ్చిన సమర నినాదం నేటికి విద్యార్థుల చెవుల్లో మారుమ్రోగుతూ, నరనరాల్లో ఉరకలేసే ఉత్తేజం నింపుతూ, కొండల్ని సైతం పిండి చేయగలమనే విశ్వాసాన్ని, వెయ్యేనుగుల బలాన్నిచ్చి పోరాటాల కదనరంగంలో విద్యార్థులను అగ్రభాగాన నిలిచేట్లు చేసింది. ఈ 5 దశాబ్దాల భారత విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో పి.డి.ఎస్.యు. అసమాన త్యాగాలతో తన చరిత్రను రక్తక్షరాలతో లిఖించుకున్నది. నిత్య నిర్భందపు నిప్పుల కొలిమిలో 50 ఏళ్లుగా రాటుదేలిన భారత విప్లవ గని పి.డి.ఎస్.యు. సాదారణ విద్యార్థులకు సైతం చైతన్యం, వర్గకసి, పోరాట తెగువ, సమాజం పట్ల భాధ్యతను రంగరించి పోసి విద్యార్థి ఉద్యమాలకే కాకుండ విప్లవ, ప్రజాస్వామికోధ్యమాలకు విప్లవ క్రమశిక్షణకు గీటు రాళ్ళ లాంటి నికార్సైన నాయకత్వాన్ని అందించింది. సమాజం పట్ల భాధ్యత గల ఎంతో మంది ప్రొఫెసర్లను, ఉపాద్యాయ, అధ్యాపకులను, డాక్టర్, లాయర్, శాస్త్రవేత్తలను, పత్రికా విలేకరులను, రాజకీయ, ప్రజాస్వామికవాదులను ఇలా సమస్త రంగాలకు ఎందరినో అందించింది. విప్లవోధ్యమాల పురిటిగడ్డ అయిన ఈనేల మీద ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా వారసత్వ కొనసాగింపుగా, జాతీయంగా వెల్లువలా వచ్చిన నక్సల్బరి, శ్రీకాకుళ, గోదావరి లోయ సాయధ ప్రతిఘటనోధ్యమాల ప్రభావం,1960 దశకంలో అంతార్జాతీయంగా పెల్లుబికిన జాతీ విముక్తి పోరాటాలు, ముఖ్యంగా సామ్రాజ్య వాదానికే సింహ స్వప్నంగా నిలిచిన చేగువేరా సహసోపేతమైన పోరాటా స్పూర్తితో హైద్రాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా కామ్రేడ్ జార్జిరెడ్డి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి ఊపిరిలూదాడు. నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్యా, సమసమాజ స్థాపన కోసం పోరాడుతూనే అనేక సామ్రాజ్య వాద వ్యతిరేఖ పోరాటాలను నిర్వహించింది. రాజ్య హింసను, శత్రుదాడులను, లాఠీలు, తూటాలు, అక్రమ నిర్భందాలు, జైలు గోడలు, బూటకపు ఎన్ కౌంటర్ లను సైతం ధిక్కరించి పోరాటా మార్గంలో రాటుదేలింది పి.డి.ఎస్.యు. 1960 దశకం చివరిలో మతోన్మాద ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉస్మానియా యూనివర్సిటీ బందీగా మారింది. యూనివర్సిటీలో కమ్ముకున్న కారు చీకట్లను చీల్చుకుంటూ క్రాంతి రేఖల కామ్రేడ్ జార్జి రెడ్డి అడ్మిషన్ పొంది అడుగు పెట్టాడు. నాడు సమాజంలో అణచివేతలకు గురైన దళిత, గిరిజన, బహుజన, వెనుకబడిన విద్యార్థిని, విద్యార్థులను అగ్రవర్ణ మతోన్మాద దురహంకారులు అవహేళనకు, వేధింపులకు, అఘాయిత్యాలకు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటి దుశ్చర్యాలకు పాల్పడుతూ క్యాంపస్ వాతావరణాన్ని భయ కంపితం చేస్తుంటే ఆధిపత్య వర్గాల అరాచకాలకు కామ్రేడ్ జార్జి రెడ్డి అడ్డుగోడల నిలిచాడు. క్యాంపస్ విద్యార్థులందరిని ఏకం చేసి క్లాస్ రూమ్, బండ క్యాంటీన్ ల వద్ద జాతీయంగా, అంతర్జాతీయంగా వస్తున్న రాజకీయ పరిణామాలను, పోరాటాలను మార్క్సిస్ట్ దృక్కోణంలో విశ్లేషిస్తూ చర్చలు, గ్రూప్ డిస్కర్షన్స్, సెమినార్ లు నిర్వహిస్తూ ప్రగతిశీల భావాలు వెదజల్లడమే కాకుండా అణగారిన వర్గాలకు కొండంత అండగా నిలబడ్డాడు. ఈ సందర్భంలోనే వచ్చిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ప్రగతిశీల విద్యార్థులు విప్లవ కెరటాలై మతోన్మాదుల పునాదులను పెకలిస్తూ విజయదుందుభి మోగించారు. క్యాంపస్ పై పట్టు కోల్పోవడంతో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ మతోన్మాద మూకల వెన్నులో వణుకు పుట్టింది. జార్జి రెడ్డి బ్రతికుంటే తమ ఆటలు ఇకసాగవని అనేకసార్లు హత్య చేయ ప్రయత్నిస్తే స్వతహాగా కిక్ బాక్సరైన జార్జిరెడ్డి వారి దాడులను అనేకసార్లు ప్రతిఘటించి వారి ప్రయత్నాలను చిత్తు చేశాడు. 1972 విద్యార్థి సంఘాలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారం ముగించుకొని వస్తున్న క్రమంలో కామ్రేడ్ జార్జిరెడ్డిని ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు క్యాంపస్ బయటి వారైనా లాంపెయిన్ గుండాలతో చేతులు కలిపి వందల మంది ఒకేసారి కత్తులు, తల్వార్లు, బరిసెలతో భౌతిక దాడికి దిగారు. ఈ క్రమంలో 1972 ఏప్రిల్ 14 న పీడీఎస్ వ్యవస్థాపకులు, ఉస్మానియా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్ కా.జార్జిరెడ్డి మతోన్మాదుల విచ్చుకత్తులకు ఎదురొడ్డి హెూరహెూరీగా పోరాడుతూ వీరమరణం పొందాడు. వీరుడి మరణం కన్నీరు తెప్పించదు. కర్తవ్యాన్ని గుర్తు చేస్తుందని భావించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జే.సి.ఎస్) విద్యార్థి ఉద్యమ నిర్వహణ బాధ్యతను తన భుజస్కంధాలపై ఎత్తుకొని 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో మొదటి మహాసభ నిర్వహించి పి.డి.ఎస్.యు అను నాలుగు అక్షరాలతో విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్త నిర్మాణం చేశాడు. పల్లెలే మా పాఠశాలలు- ప్రజలే మన గురువులు అని నినాదించి విద్యార్థులారా! గ్రామాలకు తరలండి అంటూ విద్యార్థి సమూహాన్ని ప్రజలతో, పల్లెలతో మమేకం చేశాడు. 1975 లో దేశంలో ఇందిరగాంధి విధించిన అప్రకటిత ఎమర్జెన్సికి రాష్ట్రంలోని నరహంతక వెంగళరావు ప్రభుత్వం తోడై పి.డి.ఎస్.యు. నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్ (జెసిఎస్) ను విజయవాడలో పట్టుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు ప్రాంతంలోని చీకటి గండ్ల అడవుల్లో చిత్రహింసలు పెట్టి నవంబర్ 5న కాల్చి చంపారు.ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీపాద శ్రీహరిని హైదరాబాద్ మలక్ పేటలో పట్టుకొని వరంగల్ జిల్లా పాకాల చెరువు దగ్గర చిలకలగుట్ట అడవుల్లో నవంబర్ 3న బూటకపు ఎన్ కౌంటర్ చేశారు. విశాఖపట్నం 4వ మహా సభలకు బయలుదేరిన వేలాదిమంది విద్యార్థుల మీద యలమంచిలి రైల్వే స్టేషన్ లో పోలిసులు జరిపిన అక్రమ లాఠీచార్జికి వరంగల్ జిల్లా మొగిలిచర్ల గ్రామానికి చెందిన బొమ్మ సాంబయ్య రైలు కింద పడి అమరుడైనాడు. ఈ ఘటనలోనే వరహాలు, రమణయ్యలు తమ రక్తం చిందించి నేలకొరిగారు. 431 మంది విద్యార్థి ప్రతినిధులు 47 రోజుల పాటు జైలులో వుండి మహాసభ జరుపుకోవటం చారిత్రాత్మకం. నల్గొండ జిల్లా కొలనుపాకకు చెందిన కోలా శంకర్, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన దుస్సా చేరాలు లు మిత్రుల రూపంలో వున్న కొంత మంది అతివాదుల భౌతిక దురాగత దాడులకు బలయ్యారు.రంగవల్లి, మధుసుధన్ రాజ్, చాంద్ పాషా, మారోజు వీరన్న, రియాజ్ లాంటి ఎందరో విద్యార్థి వీరులు సమానత్వ రాజ్యం కోసం రాజ్యహింసలో భాగంగా పోలిసులు జరిపిన బూటకపు ఎన్ కౌంటర్లకు తమ వేడి నెత్తురు చిందించి పి.డి.ఎస్.యు. బిగిపిడికిలి జెండాను మరింత ఎరుపెక్కించారు. పీడిత, తాడిత, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం తమ నిండు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విద్యార్థి అమరులకు నేటి విద్యార్థి లోకం వినమ్రంగా విప్లవ జోహర్లు అర్పిస్తున్నది. 78 సంవత్సరాల భారత స్వాతంత్ర్య పాలనలో ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు ఉచిత నాణ్యమైన, కామన్ విద్య అందించకుండా డబ్బు కట్టలతో విద్యను కొనుక్కునే స్థాయికి దిగజార్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన కనీస మౌళిక వసతులు, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాలకులు విద్యవ్యవస్థ నిర్వహణ, విద్యార్థుల సంక్షేమ భాధ్యతల నుండి తప్పుకొని, విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేట్, కార్పొరేట్, పెట్టుబడిదారీ వర్గాలకు కట్టబెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయం అయ్యింది. అరకొర వసతుల మధ్య డిగ్రి, పి.జి, పిహెచ్.డిలు పూర్తి చేసిన వారికి సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక, ఆత్మగౌరవాన్ని చంపుకొని చాలిచాలని జీతాలకు ప్రైవేట్ ఉద్యోగాలు చేయలేక, లక్షలాది మంది జీవితాలు ప్రశ్నర్థకంగా మారుతున్నాయి. నేడు దేశంలోని విశ్వవిద్యాలయాలన్ని పొట్టకూడు పెట్టలేని డిగ్రీ పట్టాలిచ్చే నిరుద్యోగ కార్కానాలుగా మారిపోయాయి. మరోవైపు ప్రభుత్వాలు విద్యారంగంలో సంస్కరణల పేరిట సామాజిక శాస్త్రాను సమాధి చేస్తూ, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రవేశపెడుతూ ఆదాని, అంబానీ, టాటా, బిర్లా లాంటి సామ్రాజ్య వాద పెట్టుబడిదారి మల్టీ నేషనల్ కంపెనిల మార్కెట్ ప్రయోజనాల కోసం, వాటికి మరింత లాభాలు అర్జించి పెట్టే యంత్రాలుగా విద్యార్థులను తయారుచేస్తున్నారు. దీంతో సమాజంలో మానవీయ సంబందాలు కొరవడి మనుషుల మధ్య ఆర్థిక సంబందాలు నాటుకు పోతున్నాయి. సమాజంలోని ప్రజల సమష్టి ప్రయోజనాల కన్న వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా పౌరుల ఆలోచనలను మార్చేస్తున్నారు. పాలకులు అనుసరిస్తున్న ఇలాంటి విధానాలు సమాజ మనుగడ, అభివృద్ధికి పెను సవాలుగా మారుతున్నది. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం విద్యారంగాన్ని నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరిట పూర్తిగా కాషాయికరిస్తూ బ్రహ్మణీయ, మనువాద భావాజాలాన్ని పెంచి పోషిస్తున్నది. దేశభక్తి ముసుగులో మత భక్తిని నూరిపోస్తూ ,భావి భారత పౌరుల మెదళ్లలో కులం, మతం, అంథత్వంతో కూడిన మూఢ నమ్మకాలు నింపుతూ, అజ్ఞానులుగా, కుల, మతోన్మాదులుగా తయారు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలు దేశ లౌకిక వ్యవస్థకు, ప్రజల ఐక్యతకు, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులకు పెను ప్రమాదంగా మారుతున్నవి. పాలకులు దేశంలో భూస్వామ్య, సామ్రాజ్య వాద విషసంస్కృతిని పెంచి పోషిస్తూ, అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యం, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను అరికట్టడంలో విఫలమవడం వలన విద్యార్థినిలపైన, స్త్రీలపైన రోజురోజుకు వేధింపులు, దాడులు, అత్యచారాలు, హత్యలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇలాంటి రాక్షసత్వపు చర్యలకు రాజ్యమే తెరవెనుకుండి రక్షణ కల్పిస్తుంటే నిర్భయ, దిశ లాంటి చట్టాలు నేడు విద్యార్థినీలకు, స్త్రీజాతికి రక్షణ కల్పించలేని దుస్థితికి నెట్టివేయబడ్డాయి. మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలతో కూడిన పరిశోధనల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ పరిశోధక విద్యార్థులందరికి ఫెలోషిప్స్ ఇవ్వకుండా, యూనివర్సిటిల్లో అన్ని రకాల ఖాళీ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా, ప్రభుత్వ యూనివర్సటిల్లో అన్ని రకాల ఫీజులను విచ్చల విడిగా పెంచుతూ, విశ్వవిద్యాలయాల మనుగడను సమాధి చేసే కుట్రలు పన్నుతుంది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో 10 ఏండ్ల కాలంలో కె.సి.ఆర్. ధ్వంసం చేసిన విద్యారంగాన్ని నేను అభివృద్ధి చేస్తానని, యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానని తెలంగాణ విద్యార్థి, యువతకు అనేక హమీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సంవత్సరం కావోస్తున్న కనీసం నేటికి విద్యరంగానికి విద్యశాఖ మంత్రిని, యూనివర్సిటీలకు వీ.సి.లను కూడా నియమించలేక పోయింది. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీల విడుదలపై పెదవి విప్పటం లేదు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ అత్యున్నత స్థాయి ప్రమాణాలతో కూడిన స్కూల్స్ ఏర్పాటు ఊసే లేదు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదు. కాబట్టి విద్యార్థులారా! సమాజంలో వస్తున్న మార్పులను, పాలకులు అనుసరిస్తున్న విధానాలను, విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్ళను, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, లౌకిక, ప్రజాస్వామిక, విద్యార్థి హక్కులకై దృఢంగా నిలబడాల్సిన అవసరం, అవశ్యకత, భాధ్యత నేటి విద్యార్థి లోకం పైనే వున్నది. సమాజంలో నైతిక, మానవీయ విలువలు వెదజల్లి, మతోన్మాద ఫాసిజాన్ని ప్రతిఘటించే ఉక్కు క్రమశిక్షణ కలిగిన విప్లవ సైనికులుగా మారాల్సి వున్నది. ముఖ్యంగా అలజడి మాజీవితం, ఆందోళన మాఊపిరి, తిరుగుబాటు మా వేదాంతం అంటూ గర్జించిన విప్లవ విద్యార్థి అమరుల పోరాటా స్పూర్తిని ముందుకు తీసుకు పోవాల్సిన భాధ్యత విద్యార్థులతో పాటు సమాజంలో అందరిపై వుంది. సెప్టెంబర్ 30, 2024న హైద్రాబాద్ ఉస్మానియ యూనివర్సిటిలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభను పురస్కరించుకొని...

## పిల్లల రక్షణకై బావిపై మూత ఏర్పాటు

**పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద పాడుబడ్డ బావిపై రక్షణగా పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూత ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు కూతురు పల్లా చైతన్య బర్త్ డే (సెప్టెంబర్ 17) కానుకగా ఈ మూతను ఏర్పాటు చేశారు. పల్లా చైతన్య, కొండేటి తేజస్వి లు సంయుక్తంగా ఆర్థిక సహాయం చేశారు. టెక్నిషియన్ మండెపుడి గోర్కి మూత తయారీకి వేతనం తీసుకోకుండా శ్రమదానం చేశారు. పిల్లలకు ప్రమాదకరంగా తయారైన బావిపై రక్షణగా మూతను ఏర్పాటు చేసిన పల్లెప్రపంచం ఫౌండేషన్ ను, ఆర్థిక సహాయం అందించిన పల్లా చైతన్య, కొండేటి తేజస్వి, శ్రమదానం చేసిన మండెపుడి గోర్కి లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, బాధ్యులు కొండేటి అప్పారావు, మార్కపుడి బ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు దుడ్డు విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కావూరి నరసింహారావు, తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు చలమల హరికిషన్ రావు,కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, రచ్చ శివ, దారెల్లి ఆంజనేయులు, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు దారెల్లి మురళీ కృష్ణ, సెయింట్ మేరీస్ స్కూల్ ఉపాధ్యాయులు కోటపర్తి సుధాకర్, కర్లపాటి బాలకృష్ణ, పెసరమిల్లి ఆశీర్వాదం లు పాల్గొన్నారు.

## నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్: దేశ వ్యవసాయరంగానికి ఊపిరులూదిన నైరుతి రుతుపవనాలు నిష్క్రమించాయి. అడపా దడపా అక్కడక్కడా తేలిక పాటి చినుకులు పడుతున్నప్పటికీ వర్షాకాలం గడిచిపోయింది. ఈ సారి రాష్ట్రమంతటా మంచి వర్షాలే కురిసినప్పటికీ కొన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడ్డాయి. రుతుపవనాల ప్రభావం వల్ల రాష్ట్రంలో వార్షిక సగటు వర్షపాతం 919మి.మి కురవాల్సివుంది. అయితే జూన్‌నుంచి సెప్టెంబర్ వరకూ నైరుతి రుతుపవనాల వల్లే 80శాతం వర్షపాతం నమోదవుతుంది. వర్షాకాలం కాలంలో సగటు వర్షపాతం 732.6 మి.మి సాధారణ వర్షపాతం నమోదు కావాల్సివుండగా. ఈ ఏడాది ఇప్పటికే 961.6 మి.మి వర్షపాతం నమోదయింది.


## బొగ్గు గని కార్మికులకు 93,750 పిఎల్‌ఆర్ బోనస్

**సింగరేణి కార్మికులకు దీపావళి పండుగకు ముందు**

**కోల్ ఇండియా కార్మికులకు దసరా పండుగకు ముందు చెల్లింపు**

**బోనస్ పెంపు కార్మికుల విజయమే**

**సిఐటియు నాయకులు డిడి రామనందన్, మంద నర్సింహారావు**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు చెల్లించే పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) బోనస్ దీపావళి బోనస్ చెల్లింపుపై ఆదివారం న్యూఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోలిండియా యాజమాన్యం,సింగరేణి యాజమాన్యం చర్చలు నిర్వహించగా చర్చల్లో 2023-24 ఆర్థిక సంవత్సరం కోలిండియాకు వచ్చిన లాభాల్లో కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ 93,750రూపాయలు చెల్లించేందుకు సమావేశంలో కోలిండియా ప్రతినిధులతో పాటు సింగరేణి ప్రతినిధులు , జాతీయ కార్మిక సంఘాల ఏఐటీయూసీ , సిఐటియు , హెచ్ఎంఎస్ , బిఎంఎస్ నాయకులు ఒప్పందం కుదిరినట్లు సిఐటియు చర్చల కమిటీ సభ్యుడు డిడి రామనందన్, సిఐటియు అనుబంధ ఎస్సిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ సభ్యుడు మంద నర్సింహారావు లు ఫోన్ ద్వారా తెలిపారు. గత సంవత్సరం కార్మికులకు 85,000 రూపాయలు పిఎల్ఆర్ బోనస్ కోలిండియా , సింగరేణి యాజమాన్యాలు చెల్లించగా, ఈసంవత్సరం రూపాయలు 8,750 రూపాయలు అధికంగా ఒప్పందం చేయడం జరిగిందన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా యజమాన్యాల పై ఒత్తిడి చేసి,గత సంవత్సరం కన్నా 8750 రూపాయలు అధికంగా ఈ సంవత్సరం 93,750 వేల రూపాయలు పిఎల్ఆర్ బోనస్ సాధించుకోవడం జరిగిందని తెలిపారు. కార్మిక సంఘాల ఐక్యతగా ఉంటే ఈ విధంగా కార్మికులకు లబ్ది కలుగుతుందని తెలియజేయడానికి పిఎల్ఆర్ బోనస్ ఒప్పందం ఉదాహరణ అని తెలిపారు. కార్మిక సంఘాలకు కార్మికులు మద్దతు తెలిపాలని, కార్మిక సంఘాలు ఇచ్చే పిలుపులో కార్మికులందరూ పాల్గొని, కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కాగా దాదాపు 6 గంటల పాటు జరిగిన సమావేశం అనంతరం బొగ్గు గని కార్మికులకు 93,750 వేల రూపాయలు పిఎల్ఆర్ బోనస్ చెల్లించేందుకు కోలిండియా యాజమాన్యం అంగీకరించింది. ముందుగా స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో కార్మిక సంఘాలు ప్రతినిధులు కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ 1,50,000 చెల్లించాలని డిమాండ్ చేయగా, యాజమాన్యం 85 వేల రూపాయలు చెల్లిస్తామని తెలిపింది. దీనిపై సుదీర్ఘంగా చర్చలు సాగాయి. అనంతరం 1,25,000 రూపాయలు చెల్లించాలని కార్మిక సంఘాలు కోరగా, దీనికి యజమాన్యం అంగీకరించలేదు. ఈ తరుణంలో కార్మిక సంఘాల నేతలు పోరాటం నిర్వహిస్తామని సమావేశం నుండి వాకౌట్ చేశారు. అనంతరం మరల మొదలైన సమావేశంలో 93, 750 వేల రూపాయలకు పిఎల్ఆర్ బోనస్ ఒప్పందం కుదిరింది. ఒకానొక తరుణంలో పిఎల్ఆర్ బోనస్ 95 వేల రూపాయలు చెల్లిస్తున్నట్లు వార్తలు వ్యాపించాయి. స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశానికి కోల్ ఇండియా చైర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించగా, యూనియన్ నాయకులు బిఎంఎస్ నుండి సుధీర్ ఘుర్డే, మజ్రుల్ హక్ అన్సారి, సిఐటియు నుండి డిడి రామానందన్, ఏఐటీయూసీ నుండి రామేంద్రసింగ్, హెచ్ఎంఎస్ నుండి నాథూలాల్ పాండే, ప్రత్యమ్నాయ సభ్యులుగా బిఎంఎస్ నుండి యాదగిరి సత్తయ్య, సిఐటియు నుండి ఆర్పి సింగ్, ఏఐటియుసి నుండి హరిద్వార్ సింగ్, హెచ్ఎంఎస్ నుండి రియాజ్ అహ్మద్ లు పాల్గొన్నారు. 2010-11 ఆర్థిక సంవత్సరంలో 21 వేల రూపాయలు పిఎల్ఆర్ బోనస్ చెల్లించగా, 2011-12లో 26 వేలు, 2012-13లో 31,500, 2013-14లో 40 వేలు, 2014-15లో 48,500, 2015-16లో 54 వేలు, 2016-17 లో 57 వేలు, 2017-18లో 60,500, 2018- 19 లో 64,700, 2019-20లో 68,500, 2020-21లో 72,500, 2021-22లో 76,500రూపాయలు, 2022-23లో 85,000 పిఎల్ఆర్ బోనస్ బొగ్గు గని కార్మికులకు చెల్లించారు. కాగా కోలిండియాలో దసరా పండుగ ముందు పిఎల్ఆర్ బోనస్ చెల్లిస్తుండగా, సింగరేణి కార్మికులకు దీపావళి పండుగకు ముందు చెల్లించడం జరుగుతుంది. సింగరేణిలో దీపావళి పండుగకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తున్న, లాభాల వాటా విషయంలో కార్మికులు ఆగ్రహంతో ఉన్నందున ఈ పిఎల్ఆర్ బోనస్ సైతం దసరాకు ముందే చెల్లిస్తారా అని అనుమానం సైతం లేకపోలేదు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (30-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/30/2024 6:13 AM Page 8



## పూర్వ విద్యార్థులు సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

చింతకాని మండలం పరిధిలోని చిన్నమాండవ గ్రామానికి చెందిన 2005 -2006 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారికి బోధించిన విషయాలు మరియు అప్పట్లో జరిగిన విషయలు చర్చించుకోవడం జరిగింది.అలాగె చదువుకొని పోలీసు ఉద్యోగాలో స్థిరపడిన వారిని ఉపాధ్యాయులు అభినందించారు. 2005-2006 బ్యాచ్ మెంట్ అయిన గుండ్ల అశోకు గత సంవత్సరం మరణించడం కారణంగా తన కుటుంబానికి 25,000 వేల రూపాయలు పూర్వ విద్యార్థులందరూ కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుపాకుల ఉపేందర్, మోర్ల మాధవ్, గుండ్ల శేఖర్, శ్యామకురి ఉపెందర్, నరేష్ , పర్చుగాని ఉమ్మరాణి, తంగిరాల ఉషారాణి, హైమరాణి , లక్ష్మి, అశ్వని,మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం..

మొదటి పేజీ తరువాయి)..




అన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ రన్ నిర్వహించామని, భవిష్యత్‌లో ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి 3, 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో ఈ రన్ నిర్వహించారు. విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు, ఔత్సాహికులు.. దాదాపు 12 వేల మంది ఈ పరుగులో పాల్గొన్నారు. రన్‌లో భాగంగా గిన్నిసబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు సంపాదించేందుకు పక్షి ఆకారంలో అతి పెద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల కోసమే రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

మొదటి పేజీ తరువాయి)..

ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా లేదా..? అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వా నికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుని,విధి విధానాలు రూపొందిస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలని పేర్కొన్నారు.



# భగ్గుమన్న పశ్చిమాసియా

మొదటి పేజీ తరువాయి)..

టన్నుల కొద్ది బరువు ఉండే బాంబులను వందలాది ప్రయోగించడంతో హెజ్‌బొల్లా కీలక స్థావరం కుప్పకూలింది. శిథిలాలలో హెజ్‌బొల్లా అధినేత, వారికి ఆయువుపట్టు నస్రల్లా , ఆయన కూతురు మృతి చెందారు. ఇదే దాడిలో ఇరాన్‌కు చెందిన పారా మిలిటరీ బలగాల అధినేత జనరల్ ఒకరు హతులయ్యారు. హెజ్‌బొల్లా స్థావరంలో ఆయన కీలక సమావేశం నిర్వహిస్తూ ఉండగా , ఇజ్రాయెల్‌పై దాడులకు వ్యూహాలు పన్నుతుండగా ఇజ్రాయెల్‌కు సమాచారం అందింది. అదీ కూడా ఇరాన్‌కు చెందిన గమ మనిషి స్పై నుంచి దక్కిన వార్తతోనే గురి చూసి ఈ స్థావరాన్ని పేల్చేసింది. దీనితో ఇప్పుడు ఇరాన్ నుంచి తీవ్ర స్పందన వెలువడింది. తాము కూడా ఇజ్రాయెల్‌పై నేరుగా దాడులకు దిగుతామని హెచ్చరించింది. అయితే వెనువెంటనే ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా దాడికి దిగే అవకాశాలు పెద్దగా లేవు. ఈ లోగానే ఇప్పుడు ఇజ్రాయెల్ జరిపిన దాడులలో హెజ్‌బొల్లాకు చెందిన మరో కీలక నేత నబిల్ కౌక్ హతుడు అయ్యాడు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ప్రకటించింది. హెజ్‌బొల్లా సెంట్రల్ కమాండ్‌లో ఆయన ఉపదళపతిగా ఉన్నాడు. తాజాగా ఇజ్రాయెల్ సేనలు హౌతీ రెబెల్స్ స్థావరాలను కూడా తుదముట్టించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. పనిలో పడ్డాయి.

### నస్రల్లాను పసిగట్టడంలో ఇజ్రాయెల్ చాకచక్యం

తమ ప్రత్యర్థి వర్గం ఆంతరంగికులను తమ వైపు మచ్చిక చేసుకుని వారిద్వారానే లోగుట్టు లాగడం ఇజ్రాయెల్ వేగు సంస్థ మొస్సాద్‌కే సొంతం. ఈ సంస్థ ఈ మధ్యలోనే ఏకంగా ఇరాన్‌కు చెందిన ఓ కీలక నేతను వారి ప్రధాన స్థావరంలోనే హతమార్చింది. ఇప్పుడు ఇరాన్‌కు చెందిన వేగు నుంచి హెజ్‌బొల్లా నేత కదలికల సమాచారం తీసుకుని దాడికి దిగినట్లు వెల్లడైందని ఫ్రాన్స్ పత్రిక ఓ వార్త వెలువరించింది. బీరూట్ శివార్లలోని దహియాలో హెజ్‌బొల్లా భూగర్భ స్థావరం ఉందని, అక్కడనే నస్రల్లా తన కీలక అనుచరులతో సమావేశం అవుతుంటారని తెలుసుకుంది. దాదికి దిగింది. ఈ స్థావరాన్ని ధ్వంసం చేసింది. అయితే ఇప్పుడీ ఘటన ఈ ప్రాంతంలో మరింత ఘర్షణకు దారితీసింది. అయితే ఇదే



సమయంలో ఇరాన్ నుంచి కీలక ప్రత్యక్ష సహకారంతో హెజ్‌బొల్లా కూడా ఎదురుదాడులకు దిగుతుందని, ఇదే జరిగితే ఇరాన్ పట్ల ఇజ్రాయెల్ మరింత పదునైన వ్యూహంతో వెళ్లుతుందని , ఏకంగా అణ్వాయుధాల వాడకానికి కూడా వెనుకాడకపోవచ్చునని ఆందోళన వ్యక్తం అవుతోంది. హెజ్‌బొల్లా కూడా తక్కువ అంచనావేయడానికి స్థితిలో ఉంది. కీలక నేతలు , ఏ ప్రైవేటు సంస్థకు లేనన్ని అత్యధిక ఆయుధాలతో ఎటువంటి దాడులకు అయినా సిద్ధం అయ్యే యోధులతో బలం సంతరించుకుంది. తమ అధినేత నస్రల్లా హతంతో సంస్థ షాక్‌కు గురైంది. అయితే ఎదురుదాడికి పెద్ద ఎత్తున వ్యూహాలు రూపొందిస్తోందని, ఈ క్రమంలోనే ఇప్పుడు ఇజ్రాయెల్‌పై స్వల్పస్థాయిలో దాడులకు దిగుతోందని వెల్లడైంది. ఇకపై బీకర దాడులకు రంగం సిద్ధం చేసుకుంటుందని స్పష్టం అవుతోందని మీడియా తెలిపింది.

### రంగంలోకి హెజ్‌బొల్లా షాడో యూనిట్

ఇప్పుడు ఇజ్రాయెల్ నుంచి తమకు తగిలిన షాక్‌నుంచి తేరుకుంటున్న హెజ్‌బొల్లా ఇప్పుడు తన రహస్య యుద్ధతంత్రానికి సిద్ధం అవుతోంది. ఇజ్రాయెల్, అమెరికా ఇతర దేశాలలో అత్యవసరం అయినప్పుడు రంగంలోకి దిగే విధంగా హెజ్‌బొల్లా అంతర్గతంగా ఓ యూనిట్‌ను సిద్ధం చేసుకుని ఉంచుకుందని వెల్లడైంది. ఈ యూనిట్‌ను బ్లాక్ యూనిట్ లేదా షాడో యూనిట్ అని పిలుస్తారని తేలింది. ఈ దళం తాము ఎంచుకునే ప్రాంతాల్లో మెరుపుదాడులకు దిగుతుందనే విషయాన్ని పసిగట్టిన ఇజ్రాయెల్ ఇప్పుడు తమ దేశ నగరాలలో పట్టణాలలో హై అలర్ట్ ప్రకటించింది. మరో వైపు లెబనాన్‌పై దాడుల క్రమాన్ని చైనా ఖండించింది. మరో దిక్కు ఇరాన్‌కు తద్వారా ఇతర శక్తులకు పరోక్ష సాయాన్ని అందించే దిశలో రష్యా సిద్ధం అవుతోందనే వార్తల నేపథ్యంలో అంతర్జాతీయ శాంతి ఇప్పుడు మరోసారి పెను ముప్పు దశకు చేరిందని ఆందోళన వ్యక్తం అయింది.

# ముఖ్యమంత్రి మౌనం వీడాలి

మొదటి పేజీ తరువాయి)..

ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ముందుగా అవి కూల్చిన తరువాతే పేదల వద్దకు రావాలన్నారు. ఇందిరమ్మ పాల న అంటే పేదలకు బతుకులను కూల్చడమా.. అని ప్రశ్నించారు. ఒకవైపు ఢిల్లీలో రాహుల్ గాంధీ బుల్డోజర్ల పాలనపై పోరాడుతుంటే.. ఇక్కడ సీఎం రేవంత్ మాత్రం బుల్డోజర్ల పాలన సాగిస్తున్నారని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. పార్టీ హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి డబ్బులు లేవు గానీ మూసీ సుందరీకరణకు లక్ష కోట్లు ఎక్కడివని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, డాక్టర్ సంజరు, ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, మధుసూదనచారి, నవీన్‌కుమార్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్లగూడ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ళ నాగరాజు, కోశాధికారి, కార్పొరేటర్ మంద రవీందర్‌రెడ్డి, బండ్లగూడ, మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల నాయకులు పాల్గొన్నారు.



## పేదల ఇళ్లు కూల్చడం సరికాదు



మొదటి పేజీ తరువాయి)..

చూపెట్టి వారిని బిఆర్‌ఎస్ అధిష్ఠానం భయపెడుతోందని ఆరోపించారు. అందుకే వాళ్లు పార్టీ మారకుండా ఆగుతున్నారన్నారు. ఆలస్యమైనా కాంగ్రెస్‌లో వారి చేరిక ఖచ్చితంగా ఉంటుందని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఆర్‌టిసిలో మరో 3035 పోస్టుల భర్తీ

మొదటి పేజీ తరువాయి)..



మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజరు కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పారు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశారుతో కలిసి మంత్రి పొన్నం కొత్త బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066